జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
సోమవారం 12 జనవరి 2026 పేజీలు : 14




2 లో..



ప్రజా జ్యోతి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

# అందుబాటులోకి సుందరమైన రోడ్డు

**కొబ్బరికాయ కొట్టి నూతన బీటీ రోడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే**
**ప్రజల ఇబ్బందులు తీరడమే లక్ష్యంగా ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి**
**నియోజకవర్గ అభివృద్ధియే నా ధ్యేయం**
**నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి**
**హర్షం వ్యక్తం చేస్తున్న స్థానిక ప్రజలు**



**నాగార్జునసాగర్ జనవరి 11 ప్రజా జ్యోతి**

ప్రపంచ ప్రసిద్ధి చెందిన పర్యాటక కేంద్రం నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని స్థానిక ఎమ్మెల్యే అన్నారు,ఆదివారం నందికొండ మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించిన పబ్లిక్ హెల్త్ మరియు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కార్యక్రమంలో భాగంగా,పైలాన్ కాలనీ పిల్లర్ వద్ద నుంచి జెన్కో చిల్డ్రన్స్ పార్క్ వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగార్జునసాగర్ శాసనసభ్యులు జయవీర్ రెడ్డి పాల్గొన్నారు, ఈ సందర్భంగా జిల్లా మాజీ జెడ్పి వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి,రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మానందరెడ్డి,9వ వార్డు మాజీ కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ,ఓబీసీ నాయకులు జంగన్న,...మిగతా 2లో

## ప్రజా జ్యోతి తెలుగు జాతీయ దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం జర్నలిస్టులు పనిచేయాలి**
**నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**



**చిట్యాల జనవరి 11(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

చిట్యాల పట్టణ కేంద్రంలో ప్రజా జ్యోతి తెలుగుజాతీయ దినపత్రిక ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో కంభంపాటి సతీష్ రూపొందించిన క్యాలెండర్ ను నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కార్యకర్తలతో కలిసి ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా...మిగతా 2లో

## రాష్ట్ర కబడ్డీ జట్టు కెప్టెన్ గా కార్తీక్ ఎంపిక

**హాలియా,జనవరి11(ప్రజా జ్యోతి)**

మండలంలోని అనుముల గ్రామానికి చెందిన తగుళ్ల కార్తీక్ తెలంగాణ రాష్ట్ర కబడ్డీ జట్టుకు కెప్టెన్ గా ఎన్నికయ్యాడు.ఈనెల12 నుంచి 16 వరకు హర్యానా లోని పానిపట్ లో జరిగే అండర్ 19 జాతీయస్థాయి కబడ్డీ పోటీల్లో కార్తీక్ ప్రాతినిధ్యం వహించనున్నాడు.గతేఎడాది డిసెంబర్ నెలలో వరంగల్ లో జరిగిన అండర్ 19 రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లా జట్టు తరపున కార్తీక్ బరిలోకి దిగి ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు కెప్టెన్ గా ఎంపికయ్యాడు.కార్తీక్ ఎంపిక పట్ల అనుముల స్పోర్ట్స్ క్లబ్ కబడ్డీ కోచ్ కాకునూరి రాము,పిల్లి నరేష్,రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ చెన్నుపాటి డొమినిక్,ఫిజికల్ డైరెక్టర్ వెంకట్ రామిరెడ్డి,కె.రమేష్ గౌడ్ గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు.




## సంక్రాంతి పండుగ సందర్భంగా కబడ్డీ,ముగ్గుల పోటీలు

**మునగాల జనవరి 11 (ప్రజా జ్యోతి):--**

సంక్రాంతి పండుగ సందర్భంగా మునగాల మండలం కొక్కిరేణి గ్రామంలో సిపిఎం మహిళ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక డివైఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో జిల్లా స్థాయి గ్రామీణ కబడ్డీ పోటీలను గ్రామస్థాయి మహిళా ముగ్గుల పోటీ, తాడు లాగుట పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 13 తారీకు నుండి 15వ తారీకు వరకు నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ఈ క్రీడా పోటీలలో ఆసక్తి కలవారు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు అన్నారు

## ఆపద కాలంలో అండగా సీఎం రిలీఫ్ ఫండ్

**- ఎమ్మెల్సీ శంకర్ నాయక్**

**16 మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేత**

మిర్యాలగూడ, జనవరి 11,( ప్రజాజ్యోతి ): ఆపద కాలంలో సీఎం రిలీఫ్ ఫండ్ అండగా ఉంటుందని ఎమ్మెల్సీ, ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్ కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. ఆదివారం పట్టణంలోని కార్యాలయంలో పలు మండలాలకు చెందిన 16 మంది లబ్ధిదారులకు 10 లక్షల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పలు మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రజా జ్యోతి తెలుగు జాతీయ దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం జర్నలిస్టులు పనిచేయాలి

నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



(మొదటి పేజీ తరువాయి)

లింగయ్య మాట్లాడుతూ జర్నలిస్టులు పత్రికలు ప్రజల సమస్యలను వెలికి తీసి ఆ సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేయాలని అన్నారు. సమాజానికి పత్రికా రంగం ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆది మల్లయ్య యాదవ్, కొలను వెంకన్న గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కూరల లింగస్వామి, సింగల్ విండో మాజీ వైస్ చైర్మన్ మండే సైదులు యాదవ్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య, జమాండ్ల శ్రీనివాస్ రెడ్డి, కందాటి రమేష్ రెడ్డి, కన్నెబోయిన శ్రీశైలం, జనగాం నరసింహ, ఆగు అశోక్, బొలుగురి సైదులు, జిట్ట శేఖర్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా జ్యోతి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజా సమస్యల పరిష్కారానికి పత్రికలు వారధిగా ఉండాలి

జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవర్

నల్గొండ టౌన్ జనవరి 12 (ప్రజా జ్యోతి)

ప్రజా సమస్యల పరిష్కారానికి పత్రికలు వారధిగా నిలవాలని నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యక్రమంలో ప్రజా జ్యోతి జాతీయ తెలుగు దినపత్రిక రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ప్రజా జ్యోతి ఉమ్మడి తెలుగు రాష్ట్రాల సీఈఓ బిక్ష రెడ్డి, నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మరియు ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో కంభంపాటి సతీష్ కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ..నిర్భయంగా నిజాలను నిరూపిస్తూ అక్రమాలను వెలుగులోకి తీసుకువచ్చే పత్రికలకే ఎల్లప్పుడూ ప్రజాదరణ ఉంటుందన్నారు.ఇదే విధంగా ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, అధికారులను మరియు ప్రజా ప్రతినిధులను అప్రమత్తం చేస్తూ ప్రజా ఆదరణను మరింతగా, పొందాలని జిల్లా ఎస్పీ అన్నారు.ఈ కార్యక్రమంలో నల్గొండ ప్రజా జ్యోతి ఆర్సి ఇంచార్జ్ బోగరి రామకృష్ణ, మహా విజన్ న్యూస్ ఛానల్ మేనేజింగ్ డైరెక్టర్ పందుల లక్ష్మణ్, శివకుమార్, వెంకన్న, మహేష్ విజయ్ మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అందుబాటులోకి సుందరమైన రోడ్డు

కొబ్బరికాయ కొట్టి నూతన బీటీ రోడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రజల ఇబ్బందులు తీరడమే లక్ష్యంగా ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి

నియోజకవర్గ అభివృద్ధియే నా ధ్యేయం

నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి

హర్షం వ్యక్తం చేస్తున్న స్థానిక ప్రజలు

(మొదటి పేజీ తరువాయి)



ఉంగరాల శ్రీను,మద్దాల భాను,సురేష్,పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలతో ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి,రిబ్బన్ కట్ చేసి రోడ్లను ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నందికొండ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టామని



చెప్పారు,ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు 40 ఫీట్ల వెడల్పు రోడ్ల వల్ల వ్యాపారు దారుణ దుకాణాలకు ఎలాంటి ఇబ్బందులు కలగదు అలాగే

ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నామని ఆయన పేర్కొన్నారు,నందికొండ మున్సిపాలిటీని అన్ని విధాలా అభివృద్ధి చేసి,పర్యాటక కేంద్రంగా మరింత మెరుగుపరిచేందుకు కృషి చేస్తానన్నారు ,వార్డులో డ్రైనేజీ,సిసి రోడ్లు విద్యుత్ సౌకర్యాల కొరత లేకుండా పట్టణంలో ఉన్న సమస్యలు పూర్తిగా నిర్మూలించేందుకు కృషి చేస్తామన్నారు, పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి పనులను పూర్తి చేస్తున్నామని తెలిపారు,ముఖ్యంగా డ్యాం సందర్శనకు వచ్చే పర్యాటకులతో పాటు,స్థానిక పట్టణ ప్రజలు గుంతల రోడ్లతో పడుతున్న ఇబ్బందులను గమనించి నాణ్యమైన బీటీ రోడ్ల నిర్మిస్తున్నామన్నారు,రోడ్డు ప్రారంభోత్సవం సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వేణు ప్రాజెక్టు వివరాలను వెల్లడిస్తూ,ఈ రహదారిని అత్యంత అద్భుతంగా తీర్చిదిద్దుతాం,ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ఈ రహదారిని 40 అడుగుల వెడల్పుతో నిర్మిస్తున్నాం అలాగే వర్షపు నీరు నిలవకుండా రోడ్డుకు ఇరువైపులా శాశ్వత డ్రైనేజీ సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తున్నాం,రాత్రి వేళల్లో ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా, రహదారి మధ్యలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తున్నట్లు కమిషనర్ వివరించారు నందికొండ పర్యాటక ప్రాంతం కావడంతో,ఇలాంటి విశాలమైన రోడ్డు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడం వల్ల పట్టణానికి కొత్త శోభ రానుందని వెల్లడించారు,ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లెపల్లి పోలీసులు మెరుపు దాడి

అక్రమంగా తరలిస్తున్న మూగ జీవులు పట్టివేత

లేగ దూడలను రక్షణ కల్పిస్తూ వెల్దెండ గోశాలకు తరలింపు

కొండ మల్లేపల్లి, జనవరి 11, ( ప్రజా జ్యోతి):

ఆదివారం ఉదయం 9 గంటల సమయంలో మల్లెపల్లి పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో హైదరాబాద్ రోడ్ వైపు వెళ్తున్న టీఎస్ 07 యూకే 4286 నంబర్ గల అశోక్ లేలాండ్ వాహనాన్ని తనిఖీ చేయగా హృదయాన్ని కలిచివేసే దృశ్యాలు బయటపడ్డాయి.వాహనంలో ఐదు మగ దూడలు, రెండు ఆడ దూడలు నీరు, ఆహారం లేకుండా ఒకదానిపై ఒకటి పడేసి,



అమానుషంగా తరలిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. సరైన గాలి కూడా లేకుండా తీవ్ర ఇబ్బందులు పడుతున్న దూడలను చూసి పోలీసులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఘటనలో వాహన డ్రైవర్ పందుల సాంబశివ (మాడుగుల), పశువుల యజమాని ఉమేష్ (మాల్) అనే ఇద్దరిపై కేసు నమోదు చేశారు.అక్రమంగా తరలిస్తున్న ఏడు దూడలను స్వాధీనం చేసుకున్న పోలీసులు, వాటి సంరక్షణ నిమిత్తం వెల్దెండ గోశాలకు తరలించారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి తీవ్ర దర్యాప్తు చేపట్టారు.

## శతాధిక వృద్ధుడికి కుటుంబ సభ్యుల చిరు సత్కారం

గరిడేపల్లి,జనవరి 11,(ప్రజా జ్యోతి):

మండల కేంద్రమైన గరిడేపల్లికి చెందిన తెలంగాణ సాయుధ పోరాట యోధుడు,స్వతంత్ర సమరయోధుడు బండ పుల్లారెడ్డి నూరేళ్లు పూర్తి చేసుకొని సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్న సందర్భంగా కుటుంబ సభ్యులు ఘనంగా చిరు సన్మానం నిర్వహించారు.1927 లో జన్మించిన పుల్లారెడ్డి రెండు సార్లు గరిడేపల్లి సర్పంచిగా పనిచేసి గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషించారు.ఆయన సర్పంచిగా ఉన్న కాలంలో గరిడేపల్లి ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపికైంది.



తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొన్నందుకు ప్రభుత్వం ఆయనను సమరయోధుడిగా గుర్తించింది.నేటికీ బీపీ,షుగర్ వంటి ఎలాంటి వ్యాధులు లేకుండా స్వయంగా తన పనులు చేసు కుంటూ గ్రామంలో తిరుగుతూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. నడక,మితాహారం,కాయకష్టం వల్లే తనకు సంపూర్ణ ఆరోగ్యం సాధ్య మైందని పుల్లారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో భార్య కాంతమ్మ, కూతుళ్ళు,కుమారులు విజయలక్ష్మి, చంద్రశేఖర్ రెడ్డి,లలిత మురళీధర్ రెడ్డి,ప్రశాంతి,మేనకోడళ్ళు రామ నరసమ్మ పుల్లమ్మ,చంద్రమ్మ, జానకమ్మ,కోటమ్మ,ధనమ్మ , కృష్ణకళ,చంద్రమ్మ, సర్పంచ్ మేకపోతుల చంద్రయ్య,మాజీ సర్పంచులు రావుల రాములయ్య, త్రిపురం సీతారామరెడ్డి,మాజీ సింగిల్ విండో చైర్మన్ బండా నర్సిరెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి పోలిశెట్టి అంజయ్య,బండ సీతారాం రెడ్డి,గిల్లి సతీష్,బండ కృష్ణారెడ్డి, పెండెం ధనయ్య,పలువురు గ్రామ పెద్దలు,యువకులు పాల్గొన్నారు.

# చైనా మాంజా వాడొద్దు

### కోదాడ రూరల్ ఎస్సై వేణుగోపాల్ రెడ్డి

### పర్యావరణానికి,మనుషుల ప్రాణాలకు,పక్షులు మరియు వన్యప్రాణులకు తీవ్ర హాని

కోదాడ రూరల్.జనవరి 11( ప్రజా జ్యోతి

)కోదాడ రూరల్ ఎస్సై వేణుగోపాల్ రెడ్డి చైనా మాంజా వాడొద్దని ప్రజలకు సూచించారు. ఈ ప్రాణాంతకమైన చైనా మాంజా వాడకం వల్ల జరిగే ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని ఈ హెచ్చరికలు జారీ చేశారు. చైనా మాంజా (నైలాన్, గ్లాస్ మాంజా) పర్యావరణానికి, మనుషుల ప్రాణాలకు, పక్షులు మరియు వన్యప్రాణులకు తీవ్ర హాని కలిగిస్తుండటంతో దేశవ్యాప్తంగా దీనిని నిషేధించారు.నిషేధిత చైనా మాంజాను విక్రయించినా, నిల్వ చేసినా, లేదా ఉపయోగించినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు . వ్యాపారుల దుకాణాలు, గోదాముల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తూ, విక్రయించిన వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు.సంక్రాంతి పండుగ సమయంలో గాలిపటాలు ఎగరేసేందుకు ఉపయోగించే ఈ మాంజా దారం తెగి రోడ్లపై పడినప్పుడు వాహనదారులు, పాదచారులు తీవ్రంగా గాయపడుతున్నారు. కొన్ని సందర్భాల్లో ప్రాణాలు కూడా పోతున్నాయి.ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించి, చైనా





మాంజాకు బదులుగా పత్తి దారంతో చేసిన మాంజాను ఉపయోగించాలని, తద్వారా పండుగ సరదా విషాదం కాకుండా చూసుకోవాలని విజ్ఞప్తి చేసినారు. చైనా మాంజా విక్రయాలు ఎక్కడైనా జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100కు సమాచారం అందించాలని కోరారు.

## నార్కట్ పల్లి పట్టణ ఎస్సైగా. విష్ణు ప్రమాణస్వీకారం




నార్కట్ పల్లి, జనవరి 11 ( ప్రజా జ్యోతి):

నార్కట్ పల్లి ఎస్సైగా పందిరి విష్ణు పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎస్సై క్రాంతి కుమార్ పై పలు ఆరోపణలు రావడంతో ఆయనను జిల్లా ఎస్పీ కార్యాలయంలో అటాచ్ చేశారు. పందిరి విష్ణు హైదరాబాదు నుండి బదిలీపై నార్కట్ పల్లి ఎస్సైగా నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన ఎస్ఐ గా పదవి బాధ్యతలు స్వీకరించారు.

## వేసవికాలంలో వచ్చే నీటి సమస్యను అధికమించడానికి ముందస్తు చర్యలు



నార్కట్ పల్లి, జనవరి 11 ( ప్రజా జ్యోతి ): నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలంలోని చిన్న నారాయణపురం గ్రామంలో వేసవికాలంలో నీటి సమస్య ఉండడంతో ముందుగా జరగబోయే ఆలోచన దృక్పథంతో గ్రామ సర్పంచ్ మెరుగు అనిత సత్తయ్య యాదవ్, తన సొంత ఖర్చులతో జెసిబి సాయంతో పైప్ లైన్ పైప్ లైన్లు ఏర్పాటు చేసి గ్రామంలో ఉన్న నీటి సమస్యలు తీర్చడంతో ఆ గ్రామంలోని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామంలోని పారిశుధ్యం, మరియు మురుగు కాల్వ వంటి సమస్యలను గ్రామంలోని వార్డు సభ్యులకు పరిష్కరించి, పరిష్కారం చూపుతానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తరాల సుమలత, గ్రామ కారోబార్ చొప్పరిరవి, వార్డ్ మెంబర్స్ బొబ్బలి సైదులు, వంగూరు నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో సిపిఐ శతాబ్ది ముగింపు సభను విజయవంతం చేయాలి - బెజవాడ వెంకటేశ్వర్లు

చింతలపాలెం జనవరి 11 (ప్రజా జ్యోతి) : భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 100 సంవత్సరాల అఖిల భారత స్థాయి ముగింపు ఉత్సవాల సందర్భంగా ఈ నెల 18న ఖమ్మం జిల్లా కేంద్రంలో లక్షలాది మందితో నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని సిపిఐ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. చింతలపాలెం మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన మేళ్లచెరువు, చింతలపాలెం మండలాల సిపిఐ కౌన్సిల్ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ దేశంలో వందేళ్ల చరిత్రను పూర్తి చేసుకుంటోందని తెలిపారు. భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని తొలిసారిగా గర్జించిన పార్టీ సిపిఐనే అని అన్నారు. భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం, నిరంకుశ నిజాంను గద్దె దించడానికి జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగు వేల మందికి పైగా అమరులయ్యారని, ఆ పోరాట ఫలితంగా 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంపిణీ చేసిన చరిత్ర సిపిఐకి ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పార్లమెంటులో తొలిసారిగా గర్జించి ప్రత్యేక రాష్ట్రం సాధించడంలో




కీలక పాత్ర పోషించిన పోరాటాల పార్టీ సిపిఐ అని కొనియాడారు. వందేళ్ల కాలంలో ఎన్నో పోరాటాలు, త్యాగాలు, అమరవీరుల రక్త తర్పణలతో ఎన్నో విజయాలు సాధించి దేశ రాజకీయ చరిత్రలో సిపిఐ ప్రత్యేక స్థానం సంపాదించుకుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జనవరి 18న ఖమ్మం నగరంలో భారీ ప్రదర్శన, జన సేవాదళ్ కవాతు, డిగ్రీ కళాశాల గ్రౌండ్లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సభకు దేశ నలుమూలల నుంచి లక్షలాదిమంది కార్యకర్తలు, నాయకులు పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ చారిత్రక సభకు పెద్ద ఎత్తున తరలివెళ్లి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఉస్తెల నారాయణరెడ్డి, మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు సృజన, జిల్లా అధ్యక్షులు మల్లేశ్వరి, జిల్లా కార్యదర్శి కోటమ్మ, చింతలపాలెం, మేళ్లచెరువు మండల కార్యదర్శులు చింతిరాల రవి, గొంగరెడ్డి భద్రారెడ్డి, గ్రామ శాఖ కార్యదర్శులు గంధం మంగయ్య, జియాఉద్దీన్, భీమిశెట్టి పద్మ, తోకల సైదులు, భీమిశెట్టి సత్యనారాయణ, గంధం కొండ, దొంగల అంకరాజు, చిలక యేసు, రామారావు, కృష్ణ, రామాంజి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

### సర్పంచ్ మధుకు ఆహ్వానం అందజేత

ఆలేరు జనవరి 11 (ప్రజా జ్యోతి)

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఈనెల 21వ తేదీన మాదిగ సర్పంచులు ఉప సర్పంచ్లు వార్డ్ మెంబర్ల సన్మానం మహోత్సవ కార్యక్రమం ఉప్పల్ భాగ్యత శిల్పారాభంలో నిర్వహిస్తున్న సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం షరాజుపేట గ్రామానికి చెందిన సర్పంచ్ కంతి మధు కి సన్మానం ఉందని ఆహ్వానం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మహేష్, రమేష్ ,నాగరాజు, శ్రీనివాస్ ,మహేందర్ ,స్వామి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## క్రీడల వలన స్నేహభావం పెరుగుతోంది: ఎస్సై నాగరాజు

నూతనకల్.. జనవరి 11 ప్రజాజ్యోతి:

క్రీడలు శరీర దారుఢ్యతకు, మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని స్థానిక ఎస్సై నాగరాజు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని మిని స్టేడియంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లాల స్థాయి క్రికెట్, క్యారం ఆటల పోటీలను సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ తో కలిసి ఆయన ప్రారంభించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రీడల వలన స్నేహభావం పెరుగుతోందని పేర్కొన్నారు. చిన్నతనం నుంచే శరీర ధృఢత్వం అలవర్చుకోవాలని, ఆరోగ్యమే మహాభాగ్యమని అన్నారు. నేటి యువత స్మార్ట్ ఫోన్, టెలివిజన్ కు ఆకర్షితులై మానసిక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. క్రీడలలో గెలుపు ఓటమి సహజమని క్రీడలు స్నేహ పూర్వకంగా జరగాలని సూచించారు. ఓడిపోయిన వారు తమలోపాలను తెలుసుకుంటూ రాబోయే క్రీడల్లో గెలుపు సాధించే విధంగా శ్రమించాలని, గెలుపొందిన వారు మరింత ఉన్నతంగా ఆడేందుకు ప్రయత్నించాలని అన్నారు ఎస్సై నాగరాజు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నాగం సరితసుధీర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు నకిరేకంటి వెంకన్న,బీజేపీ తుంగతుర్తి నియోజకవర్గ కన్వీనర్ కాప రవికుమార్, ఫ్రెండ్స్ యూత్ సభ్యులు మాదిరెడ్డి విజయేందర్ రెడ్డి, క్రాంతిరెడ్డి, వివేక్ రెడ్డి, విగ్నేశ్వర్, కళ్యాణ్, వేణు, ఉదయ్ రెడ్డి, మహేందర్, కిరణ్, పజివుల్లా, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# పచ్చని పైరును దున్ని నాశనం చేశారని రైతుల గోస

**తమకు న్యాయం చేయాలని మల్లు రైతులు బిక్షమా రెడ్డి, వెంకట్ రెడ్డి లు పురుగుమందు డబ్బాలతో పొలం వద్ద ఆందోళన**

**వారసత్వంగా తమకు వచ్చిన భూమిని మల్లు వీరారెడ్డి కుటుంబీకులు అడ్డుకుంటున్నారని ఆరోపణ**

**ముడుపులు తీసుకొని అధికారులు తమకు న్యాయం చేయడం లేదని ఇక చావే శరణ్యం అంటూ పత్రికల ముందు గోడు వెల్లబోసుకున్న రైతులు**

**ఆర్ఐ ఫీల్డ్ రిపోర్ట్ ను ఎమ్మార్వో ముడుపులు తీసుకొని మార్చారని ఆరోపణ**

**కోదాడ టౌన్,జనవరి 11 (ప్రజా జ్యోతి):**

వారసత్వంగా వచ్చిన తమ పొలంలో సాగు చేసిన పచ్చని పసి పైరును రాత్రికి రాత్రే దున్ని నాశనం చేశారని కోదాడ పరిధిలోని శ్రీరంగపురానికి చెందిన రైతులు మల్లు బిక్షా రెడ్డి, వెంకటరెడ్డిలు కుటుంబ సభ్యులతో కలిసి పురుగుమందు డబ్బాలతో పొలం వద్ద ఆందోళనకు దిగారు. వారసత్వంగా వచ్చిన తమ భూమిని మల్లు వీరారెడ్డి కుమారులు మల్లు వెంకటరెడ్డి, సైదిరెడ్డి,ఏసి రెడ్డిలు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. గత కొంతకాలంగా ఈ వివాదం జరుగుతుందని ఇదే విషయాన్ని కోదాడ ఎమ్మార్వో దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఇటీవల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సర్వే చేసి ఆ 30 కుంటల భూమి తమది అని రిపోర్టు కూడా ఇచ్చారన్నారు. కాగా కొందరి ఒత్తిడి ప్రలోభాలకు లొంగి ఎమ్మార్వో ఆర్ఐ రాసిన రిపోర్టును మార్చి ఈ భూమి తమకు చెందకుండా నివేదికల రూపొందించారని కన్నీరు మున్నిరయ్యారు. ఈ విషయం కలెక్టర్ కు కూడా ఫిర్యాదు చేశానన్నారు. ఇటీవల కాలంలో తమపై దాడులు కూడా జరగడంతో పోలీసులకు మరణ వాంగ్మూలం తో కూడా ఆశ్రయించామని అయినప్పటికీ పోలీసు అధికారులు సైతం తమకు న్యాయం చేయకుండా ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. తమపై దాడి చేసి ఆక్రమించుకోవాలని చూస్తున్న వారిపై అధికారులు నాయకుల ఒత్తిడితో ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని వాపోయారు. భూ రికార్డుల ప్రకారం గతంలో వారి బాగా పంపిణీ వచ్చిన భూమి ఎన్ఎస్పీ కాల్వ కింద పోయిందని వీరు అదే పోయిన భూమిని అధికారులకు ముడుపులు





అప్పగించి రికార్డు లోకి ఎక్కించుకుని తమ భూమి పైకి దౌర్జన్యంగా వస్తున్నారని కలెక్టర్ జోక్యం చూసుకొని విచారణ జరిపించి తమకు న్యాయం చేయాలని కోరారు. లేనిపక్షంలో కుటుంబ సభ్యులతో కలిసి కోదాడ ఎమ్మార్వో కార్యాలయం ముందు పురుగుమందు దాగి ఆత్మహత్యలు చేసుకోవడం తప్ప మరో దారి లేదని వాపోయారు.

# ఖేలో ఇండియా క్రీడాకారుడు సందీప్



**ఆలేరు జనవరి 11 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన కేలో ఇండియా క్రీడాకారుడు సందీప్ వనపర్తిలో నిర్వహించిన ఎస్జీఎఫ్ అండర్ 17 బాలుర రాష్ట్ర స్థాయి పోటీలో జాతీయ స్థాయికి ఎంపిక కావడంపై గౌరవనీయ క్రీడల అధికారి ధనుంజయ వారిని అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ విజయం భవిష్యత్తులో మరింత మంది క్రీడాకారులను ప్రేరణ నిరుస్తుందని పేర్కొన్నారు.

# వాలీబాల్ టోర్నమెంటు ప్రారంభం

**మండల సర్పంచ్ పురం అధ్యక్షులు వెంకటరెడ్డి**



**ఆలేరు జనవరి 11 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో గ్రామ సర్పంచ్ బుడిగే బాలరాజు ఆధ్వర్యంలో మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కొప్పుల వెంకటరెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకన్న, చాడ సర్పంచ్ ఆకుల శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు మల్లేష్, శశిధర్ రెడ్డి, ఎల్లేష్ ,ప్రభాకర్ ,శ్రీనివాస్ ,వార్డు సభ్యులు రంజిత్ ,మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ పట్టుకొని సూచనలు చేస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి

**రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలి**

**బైక్ పై వెళ్ళే సమయంలో హెల్మేంట్ తప్పక ధరించండి**

కోదాడ టౌన్, జనవరి 11 (ప్రజా జ్యోతి):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహా ఆదేశాల మేరకు కోదాడ పట్టణంలో హుజూర్ నగర్ రోడ్డు నందు వ్యవసాయ మార్కెట్ వద్ద కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి వాహనదారులకు ముఖ్య సూచనలు చేశారు. బైక్ నడిపేటప్పుడు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని, అలాగే మద్యం సేవించి వాహనాలు నడపరాదని డ్రైవింగ్ చేసే సమయంలో ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సోమపంగు శ్రీను మరియు వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.



# టంగుటూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా శ్రీనివాస్

**ఆలేరు జనవరి 11 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం టంగుటూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా బండి శ్రీనివాస్ ఆదివారం ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా నరేష్ ప్రధాన కార్యదర్శిగా గణేష్ కార్యదర్శిగా వెంకటేష్ సహాయ కార్యదర్శిగా శ్రీనాథ్ కోశాధికారిగా కొండలరెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన



వారికి కాంగ్రెస్ పార్టీ శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దూసరి రాఘవేంద్ర, శ్రీనివాస్ రెడ్డి ,మధుసూదన్, తదితరులు పాల్గొన్నారు

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**నూతనకల్.. జనవరి 11 ప్రజాజ్యోతి:**

మండల పరిధిలోని మాచనపల్లి గ్రామానికి చెందిన వీరబోయిన వెంకన్న తల్లి అనసూర్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు అనే విషయం తెలియడంతో ఆదివారం తుంగతుర్తి శాసనసభ్యులు



మందుల సామేల్ మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఆర్థిక సహాయం కింద ఐదు వేల రూపాయలను కుటుంబ సభ్యులకు అందజేశారు ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో జన్నారెడ్డి వివేక్ రెడ్డి, గూగులోల్ కృష్ణ నాయక్, పాండవుల లింగన్న, బానోత్ శీను, పాల్వాయి నాగరాజు, పసుల అశోక్ యాదవ్, కట్ల మల్లారెడ్డి, కృష్ణ ప్రశాంత్, ఉప్పుల పాపయ్య, గుగులోత్ రవి, రామచంద్రు, బంటు బద్రి తదితరులు పాల్గొన్నారు..

# నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**ఆలేరు జనవరి 11 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ఒకటో వార్డులో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నూతన క్యాలెండర్ ను మాజీ కౌన్సిలర్ చింతలపాలెం సునీత శ్రీనివాస్ రెడ్డి ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సాగర్ రెడ్డి ,కృష్ణ ,నరేందర్ ,బాబా ,సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 13న సంక్రాంతి ముగ్గుల పోటీలు

**తుంగతుర్తి, జనవరి 11,(ప్రజా జ్యోతి):**

మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఈనెల 13న లయన్స్ క్లబ్ తుంగతుర్తి ఆధ్వర్యంలో బాలికలకు, మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ తుంగతుర్తి అధ్యక్షుడు పాలవరపు సంతోష్ ఆదివారం తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనదలచిన వారు ఉదయం 10 గంటల లోపు పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. పోటీల అనంతరం విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

# చత్రపతి శివాజీ మహారాజు యువసేన నూతన అధ్యక్షుడిగా సాయికుమార్

**ఆలేరు జనవరి 11( ప్రజా జ్యోతి)**


యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం సాయి గూడెం గ్రామంలో చత్రపతి శివాజీ మహారాజ్ యువసేన నూతన అధ్యక్షుడిగా భీమ గానీ సాయికుమార్ గౌడ్ , ఉపాధ్యక్షుడిగా



ఆలేటి తరుణ్ , గౌరవాధ్యక్షులుగా జ్ఞానేంధర్, బైరి మహేందర్, ఐలయ్య, ప్రధాన కార్యదర్శిగా కర్ణాకర్, కోశాధికారిగా శివప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్గా గణేష్ ,దినేష్ ,అఖిల్, సోషల్ మీడియా ముఖేష్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో శేఖర్ ,మధు, కిరణ్ ,ఆంజనేయులు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నా మరణం.. చివరి చరణం కాదు

కాలిన కడుపే కవిత్వం నేర్పుతుంది.. అణచివేయబడిన కాలమే తిరుగుబాటు చేయడం నేర్పుతుంది.. అణచివేతలకు గురైన బాధితుడే బలవంతుడయ్యి పెత్తందారి వ్యవస్థ మీదికి తుపాకి ఎక్కుపెట్టాడు.. తూటాలు పాఠాలు నేర్పితే కలం పట్టి తన కవిత్వంతో సమాజాన్ని కదిలించాడు.. కష్టాన్ని సిరాగా నింపుకుని సమానత్వం కోసం దోపిడి వటవృక్షాన్ని కూల్చేందుకు తన కవిత్వాలను సీరా చుక్కగా మార్చాడు.. దోపిడి దారుల గుండెల్లో కవిత్వాన్ని బాకులా దించాడు ఓ కలం యోధుడు.. అతడే అలిశెట్టి ప్రభాకర్.. ఆయుదాలుగా రూపాంతరాలు చెందుతున్న ఆకలికి అలిశెట్టి ప్రభాకర్ కవిత్వం ఆయువు పోసింది.. భారతదేశ విప్లవ చరిత్రకు మరిచిపోని అధ్యాయాన్ని అందించాడు.. 1954 జనవరి 12న అక్షర సూర్యుడు ఉదయించాడు.. చినరాజం, లక్ష్మీ దంపతులకు అలిశెట్టి ప్రభాకర్ జన్మించాడు.. కరీంనగర్ లో ప్రాథమిక విద్యను పూర్తి చేసిన ప్రభాకర్ ఇంటర్ కోసం సిద్ధిపేటకు చేరాడు.. తన అక్క ఇంట్లో ఉంటూ ఇంటర్ చదువుతున్న సమయంలో తండ్రి మరణించడంతో కుటుంబ భారాన్ని తన భుజాలపై ఎత్తుకున్నాడు ప్రభాకర్.. అయితే చిన్నతనం నుంచే పెన్సిల్ తో బొమ్మలు గీచే ప్రతిభ ఉన్న ప్రభాకర్.. ఫోటోగ్రఫీ మీద ఉన్న ప్రేమతో పూర్ణిమ స్టూడియోను స్థాపించాడు.. తన మిత్రుల సూచనలతో కవితలకు సరిపోయే బొమ్మలు గీసి ఇచ్చే వాడు.. వాటి స్పూర్తితో కవిత్వం రాయడం మొదలు పెట్టాడు.. 18 ఏళ్ల వయసులోనే బూర్జువా దోపిడి దారులపై కవిత్వాన్ని ఎక్కుపెట్టాడు.. ఎర్ర పావురాలు, చురకలు, రక్త రేఖ, ఎన్నికల ఎండమావి, సంక్షోభ గీతం, సిటీ లైఫ్, మరణం నా చివరి చరణం కాదు.. ఇలాంటి ఎన్నో కవిత్వాలతో తన అక్షరాలకు పదును పెట్టాడు.. 1975లో పరిష్కారం పేరుతో ఆయన రాసిన తొలి కవిత్వం దిన పత్రికలో ప్రచురితం అయ్యింది.. పేదోడు జరుపుతున్న పోరుతో ప్రభాకర్ లోని అక్షర సూర్యుడు ఉదయించి తనలోని ఆవేశాన్ని ఎర్రపావురాలుగా ఎగరేశాడు.. ఆనాటి నుంచి ఏనాడు వెనుకకు తిరిగి చూసుకోలేదు.. చిన్నచిన్న పదాలతో పెద్ద పెద్ద అర్థాలను ఇచ్చే కవిత్వాలు రాస్తూ తెలుగు సాహితీ లోకానికి తన అక్షర బలమెంతో చూపించాడు.. కవిత్వంతో పేదలపై జరుగుతున్న అన్యాయాలను ఎండగడుతున్న ప్రభాకర్ ను నిర్భందం నీడలా వెంటాడింది.. దీంతో జగిత్యాల నుండి కరీంనగర్ కు షిఫ్ట్ అయ్యాడు ప్రభాకర్.. బ్రతుకు దెరువు కోసం శిల్పి స్టూడియోను స్థాపించాడు.. 1979 లో మంటల జెండాలు ఊపి పెత్తందారుల గుండెల్లో మంటలు పుట్టించాడు.. తనలోని భావాలకు చిత్రరూపం ఇచ్చి.. వాటికి అనుగుణంగా కవితలు రాసేవాడు అలిశెట్టి.. 1981లో రాసిన చురకలు అనే కవితతో వ్యంగ్యాస్త్రాలను సంధించాడు. న్యాయాన్ని ఏ కీలుకు ఆ కీలుగా విరగ్గొట్టేవాడే వకీల్ అంటూ ఓ న్యాయవాదికి.. వాడు ముందే వానపాము ముడ్డి ఎటో.. మూతి ఎటో అంటూ రాజకీయ నాయకులకు చురకలు అంటించాడు. జీవించడం.. జీవితం వేరు వేరు అని నమ్మిన అలిశెట్టి ప్రభాకర్.. 1982లో భార్యా ఇద్దరు పిల్లలతో కరీంనగర్ నుంచి హైదరాబాద్ కు మకాం మార్చాడు. ఆ సమయంలోనే రక్తరేఖ అనే కవితతో సమాజంలో శవంలా కదలకుండా పడుకుంటే ఎలా.. కొన్నాళ్లు పోయిన తర్వాత నీ మీద గరక మొలుస్తుంది అప్పుడు నీ ఉనికి నీకే తెలిసి చావదంటూ జీవితానికి జీవించడానికి తేడా చెప్పాడు. ఒక నక్క ప్రమాణ స్వీకారం చేసిందాట ఇంకా ఎవ్వరిని వంచించనని.. ఒక పులి సంతాపం ప్రకటించిందట తోటి జంతువులను సంహరించినందుకు.. ఈ కట్టు కథ విని గొర్రెలన్ని పుర్రెలూపుతూనే ఉన్నాయి.. అంటూ ఆయన రాజకీయాలకు వ్యతిరేకంగా రాసిన కవిత్వం అందరిని ఆలోచింపచేసింది. అది ఓర్వలేని తోటి కవులే అలిశెట్టికి దీర్ఘ కవితలు రాయడం చేతకాదంటు దుష్ప్రచారం చేయడం మొదలుపెట్టారు. దీంతో నిజరూపం అనే దీర్ఘ కవిత రాసి సాహితీ లోకంలో సంచలనం సృష్టించాడు. అంతా సజావుగా సాగుతుందనుకున్న తరుణంలో సంక్షోభం చుట్టుముట్టింది. దగ్గు ఆయాసంతో అనారోగ్యం బారిన పడ్డాడు ప్రభాకర్. రక్తం ముద్దలుగా పడుతున్న రోజుల్లోనూ ఆయన కవిత్వం రాయడం ఆపలేదు. ఆయన ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని 1990లో సంక్షోభం అనే కవితతో దేశంలోని సంక్షోభాన్ని మహా అద్భుతంగా చిత్రీకరించాడు. పాలరాతి బొమ్మ అయినా.. పార్లమెంట్ భవనం అయినా వాడు చుడితేనే శ్రీకారం.. వాడు కడితేనే ఆకారం అని శ్రామికుని కష్టానికి తన అక్షరాలతో మాలలు అల్లి వేశాడు. ఇలా జనంతో మాట్లాడే మాటలనే తన కవిత రూపంలో ప్రజల ముందుకు తీసుకొచ్చేవాడు ప్రభాకర్. అదే అతని జీవితం అయింది.. ధ్వంసం అవుతున్న మానవ విలువల్ని, హింసా రాజకీయాల్ని నిరసించడంతో పాటు నిప్పు కణికల్లాంటి కన్నీటి గులికలను తన సిటీ లైఫ్ కాలంలో రాశాడు ప్రభాకర్. కబళించే మృత్యువును ముందే గ్రహించినట్టున్నాడు మరణం తన చివరి చరణం కాదు అని ప్రపంచానికి తెలియచెప్పేలా ఓ కవితను బాణంలా విడిచాడు. తెరవెనుక లీలగా మృత్యువు కదలాడినట్టు తెరలు తెరలుగా దగ్గొస్తుంది.. తెగిన తీగలు సవరించడానికి



అన్నట్టు గబగబా పరుగెత్తుకొచ్చి నా భాగ్యం గ్లాసులో నీళ్లు అందిస్తుంది అని తన ఆరోగ్యంపై కవితను రాసుకున్నాడు. పేదరికం వెంటాడినా.. కూటికిలేని రోజులను గడిపినా.. పైసల కోసం దారి తప్పలేదు. సినిమాలకు తన కవితలను అమ్ముకునే ఛాన్స్ వచ్చినా ఒప్పుకోలేదు. సమాజం కోసమే తన కవితలు, తన రచనలు అన్న తన మాటలకు కట్టుబడి ఉన్నాడు. ఫలితంగా టీబీ జబ్బుకు చికిత్స చేయించుకోవడానికి కూడా పైసలు లేక 1993, జనవరి 12న తన తుదిశ్వాస విడిచాడు. ఒకే రోజున పుట్టి.. ఒకే రోజున ప్రాణాలు విడిచిన గొప్ప కవి అతడు. తన ప్రాణాలను బలికోరి మృత్యువు దాడి చేస్తూ పైపైకి దూసుకొస్తుంటే తన కవితలతో అక్షరాలకు ప్రాణంపోసిన అక్షర బ్రహ్మ అలిశెట్టి ప్రభాకర్. విప్లవ కవితలు కావు.. విప్లవ కారులను ప్రేరేపించే అక్షరాలు తనవి కావు.. అయినా జనసామాన్యం గుండెలకు హత్తుకునేలా తన కవితలతో నాటి దోపిడీ వ్యవస్థకు చురకలు పెడుతూనే రక్త రేఖలు రాశాడు. ఎన్నికల ఎండమావిలో సంక్షోభాలను బయటపెట్టాడు. సిటీ లైఫ్ లో తన మరణం చివరి చరణం కాదు అని మంటల జెండాలు ఊపుతూ ఎర్ర పావురాలను ఎగరేశాడు అలిశెట్టి ప్రభాకర్..

**రేసు మల్లేష్ గౌడ్**

**జర్నలిస్ట్**

# బాకీ కార్డు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

చిట్యాల జనవరి 11 (ప్రజా జ్యోతి ప్రతినిధి):

రెండున్నర సంవత్సరాల కాలంలో చిట్యాల మున్సిపాలిటీలో అభివృద్ధి ఏం జరగలేదని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. ఆదివారం నల్గొండ జిల్లా నకరికల్లు నియోజకవర్గం చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీ బాకీ కార్డులను ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి బాకీ ఉన్న మొత్తాన్ని క్లుప్తంగా వివరిస్తూ చిట్యాల ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత రెండేళ్ల



కాలంలో కాంగ్రెస్ పాలన చిట్యాల లో పట్టణానికి ఎటువంటి అభివృద్ధి జరగలేదని, అమలు కానీ హామీలను ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఆయాంలో పట్టణానికి ఎటువంటి అభివృద్ధి జరగలేదని





విమర్శించారు. జరగనున్న మున్సిపల్ ఎన్నికల దృష్టిలో ఉంచుకొని హుటాహుటిన ఎంపీ, ఎమ్మెల్యేలు హడావుడిగా శంకుస్థాపనలు చేసి ప్రజలను మోసగించాలని చూస్తున్నారని విమర్శించారు. గత బి ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో చిట్యాల పట్టణానికి 25 కోట్ల నిధులు రాగా పట్టణంలోని డ్రైనేజీ వ్యవస్థను సిసి రోడ్ల వ్యవస్థను ఏర్పాటు చేసి మరిన్ని అభివృద్ధి పనులు చేసి చిట్యాల మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేశామని అన్నారు. చిట్యాల పట్టణంలో వర్షాకాలంలో ఎదురయ్య సమస్యలను గురించి పగడ్బందీగా డ్రైనేజీ వ్యవస్థను నిర్మించామన్నారు. రెండు కోట్ల 80 లక్షలతో చిట్యాల పట్టణాన్ని అభివృద్ధి పరిచిన ఘనత తమదేనని అన్నారు. మేము మంజూరు చేసిన పనులకు నిన్న స్థానిక ఎంపీ ఎమ్మెల్యేలు శంకుస్థాపనలు చేశారు అని అన్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో మంజూరు చేసిన పనులకు శంకుస్థాపనలు చేయడం కాదు, కొత్తగా పనులు మంజూరు చేసి అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసాలను గ్రహించి గమనిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆది మల్లయ్య యాదవ్, కొలను వెంకన్న గౌడ్, కూరెళ్ల లింగస్వామి, మండె సైదులు యాదవ్, పొన్నం లక్ష్మయ్య గౌడ్, జమాండ్ల శ్రీనివాస్ రెడ్డి, కందాటి రమేష్ రెడ్డి, కన్నెబోయిన శ్రీశైలం, జనగాం నరసింహ, ఆగు అశోక్, బొలుగురి సైదులు, జిట్టా శేఖర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధితో పేద కుటుంబాలకు భరోసా : సంతోష్ కుమార్



చౌటుప్పల్, జనవరి 11 (ప్రజాజ్యోతి):

ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరమని కొయ్యలగూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మాచర్ల సంతోష్ కుమార్ అన్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన చెక్కులను లబ్ధిదారులు ఎర్రగుంట నిర్మల, పోతగాళ్ల బొందమ్మ, అల్లసిపేట పద్మ, వరకాంతం సుగుణమ్మ, పున్న రఘు, గుర్రం యాదిరెడ్డిలకు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన అందజేశారు. ఈ సందర్భంగామాచర్ల సంతోష్ కుమార్ మాట్లాడుతూ అనారోగ్యాల బారినపడి ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందిన నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామాంజనేయ దేవాలయ కమిటీ చైర్మన్ కొలను మధుసూదన్, గుర్రం రాఘవేంద్ర, ఎర్రగుంట వెంకటేష్, గుర్రం సత్తిరెడ్డి, గుర్రం మోహన్ రెడ్డి, సూర్యంటి మోహన్ రెడ్డి, ఇప్ప పుండరీకం తదితరులు పాల్గొన్నారు.

# వెల్ఫేర్ బోర్డు పెండింగ్ క్లైములు తక్షణమే పరిష్కరించాలి ..భవన నిర్మాణ కార్మికుల డిమాండ్

మునగల జనవరి 11 (ప్రజా జ్యోతి):--

సూర్యాపేట జిల్లా మునగాల మండల పరిధిలోని తాద్వాయి గ్రామంలో భవన నిర్మాణ కార్మికులు 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు గంట వెంకటేశ్వర్లు, కోల ఆంజనేయులు మాట్లాడుతూ 2026 సంవత్సరంలో జిల్లాలోని నిర్మాణ రంగ కార్మికుల కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్మిక వ్యతిరేక విధానాల కారణంగా జిల్లాలో అనేక వెల్ఫేర్ బోర్డు పెండింగ్ క్లైములు పరిష్కారం కాకుండా పేరుకుపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేసి పెండింగ్ క్లైములను పరిష్కరించడంతో పాటు కార్మికుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి అల్లి నాగరాజు, చిలువేరు రాంబాబు, అనపర్తి



రాంబాబు, బాల ఉపేందర్, మునుకుంట నాగయ్య, కోట సైదిరెడ్డి, కోల చంద్రరావుతో పాటు మహిళా కార్మికులు కోల స్రవంతి, బెల్లి మణమ్మ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే రాజ్యాధికారం

మఠంపల్లి జనవరి 11(ప్రజా జ్యోతి)

అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం వల్లనే రాజ్యాధికారం సాధించామని ప్రజలందరికీ ప్రజాపాలన అందించగలుగుతున్నామనిమఠంపల్లి సర్పంచ్ ఏసుమళ్ళ వీరలక్ష్మీ పాపయ్య తెలిపారు. స్పందన సాహిత్య కళా వేదిక ఆధ్వర్యంలో మఠంపల్లి సర్పంచ్ ఏసుమళ్ళ వీరలక్ష్మీ పాపయ్య కి ఆత్మీయ సన్మానం జరిగింది స్పందన సాహిత్య కళా వేదిక అధ్యక్షుడు కర్ల శ్రీనివాస్ అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం బుక్ ను అంబేద్కర్ ఫోటోను బహూకరించి శాలువాతో సర్పంచ్ ఏసుమళ్ళ వీరలక్ష్మీ పాపయ్య ని ఘనంగా సన్మానించారు. శ్రీనివాస్



మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగం వలన భారత ప్రజలందరికీ సమాన హక్కులు సమాన బాధ్యత లు లభించి సమానత్వంతో ముందుకు వెళుతున్నామని అంబేద్కర్ ఆశయాలు లక్ష్యాలు సిద్ధాంతాలు సాధించేందుకు అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాయిరాల లింగయ్య మామిడి మరియన్న కందుల మోష కామళ్ళ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# నార్కట్ పల్లి మండల ఫోటో వీడియో గ్రాఫర్ల అధ్యక్షుని ఎన్నిక

నార్కట్ పల్లి, జనవరి 11( పెద్ద జ్యోతి ): మండల కేంద్రంలో ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తొండలవాయి గ్రామానికి చెందిన దంతూరి సతీష్ గౌడ్ అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షులు గౌరీ దేవి నరసింహ, ప్రధాన కార్యదర్శి దుబ్బ కృష్ణ, కోశాధికారి నడికోటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కట్ట సురేష్, తాడోజు అంజి, మాజీ అధ్యక్షులు కన్నెబోయిన నరసింహ యాదవ్, చెరుకుపల్లి సూర్య, మట్టిపల్లి పరమేష్, తరాల నరసింహ, షేక్ పాషా సోమ వెంకటరెడ్డి, కొమ్మ గిరి, వెంకన్న, శ్రీను, శ్రీమాన్, యాళ్ల గంగమ్మ, శేఖర్, సతీష్, వెంపటి లింగస్వామి, ముంత వెంకన్న, నీలం శివరాం, దేవరకొండ ఉపేందర్ చిన్న, ఉపేందర్, బొడ్డుపల్లి అశోక్, చింత సైదులు, మాధగోని నరేష్ గౌడ్, వెల్లంల వెంకన్న, ఉప్పునూతల శేఖర్, బద్రి, సత్యనారాయణ, అనిల్, ఫోటోగ్రాఫర్లు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పథంలో యాతవాకిల్ల

## నూతన ఎల్ఈడి లైట్లు అందించిన సర్పంచ్ కుక్కల కరుణ నాగరాజు





మఠంపల్లి జనవరి 11 (ప్రజా జ్యోతి)

మఠంపల్లి మండలం యాతవాకిళ్ళ గ్రామశీలో గ్రామపంచాయతీ నిధులతో సుమారుగా 240 స్తంభాలకు కొత్త ఎల్ఈడి లైట్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ బృహత్తర కార్యక్రమాన్ని చర్చి సెంటర్ వద్ద ఉన్న కరెంటు స్తంభాల నుండి ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కుక్కల కరుణ నాగరాజు సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి పథం నడపడంలో ముందుంటానని అలాగే గత ప్రభుత్వంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇల్లులను పరిశీలించి ముళ్ళ పొదలను జెసిబి సహాయంతో తొలగించి మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో ఇల్లు లేని నిరుపేదలకు ఇచ్చే కార్యక్రమాన్ని మొదలు పెడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాలనాగయ్య మరియు వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ శాఖ పాల్గొన్నారు.

# సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

చింతలపాలెం జనవరి 11 (ప్రజా జ్యోతి) : చింతలపాలెం మండల కేంద్రంలో ఈగల్స్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఎస్సై సందీప్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల ద్వారా యువతలో క్రమశిక్షణ, ఐక్యత పెరుగుతాయని, ఇలాంటి టోర్నమెంట్లు గ్రామీణ స్థాయి ప్రతిభను వెలికి తీసేందుకు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చింతలపాలెం గ్రామ సర్పంచ్ కందుల రామకోటిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు మోర్తాల వెంకటరెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్తేల నారాయణరెడ్డి, పిక్లనాయక్ తాండ సర్పంచ్ లకావత్ సైదులు, యరబోలు నాని, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు చింతిరాల బాలచంద్రుడు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాభిమానులు, యువకులు, గ్రామ పెద్దలు, ఈగల్స్ టీం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# సిపిఐ శతాబ్ది సభను జయప్రదం చేయాలి: ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

చౌటుప్పల్, జనవరి 11 ( ప్రజా జ్యోతి ) :

సిపిఐ శతాబ్ది ముగింపు ఉత్సవాల సందర్భంగా ఈ నెల 18న ఖమ్మం నగరంలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పిలుపునిచ్చారు. ఆదివారం చౌటుప్పల్ సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఖమ్మంలో ఐదు లక్షల మందితో అఖిల భారత స్థాయిలో శతాబ్ది ముగింపు సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభ విజయానికి రాష్ట్రవ్యాప్తంగా మూడు బస్సు జాతాల ద్వారా విస్తృత ప్రచారం చేపట్టామని పేర్కొన్నారు. ఈ బహిరంగ సభకు 40 దేశాల ప్రతినిధులు హాజరవుతారని చెప్పారు. వందేళ్ల త్యాగాల చరిత్ర కలిగిన సిపిఐ బ్రిటిష్ పరాయి పాలనకు వ్యతిరేకంగా స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. పేదలు, అట్టడుగు వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడుతూ ప్రజా ఉద్యమాల్లో అనేక త్యాగాలు చేసిందన్నారు. ఈ శతాబ్ద కాలంలో ఎన్నో పోరాటాలు, విజయాలతో దేశ రాజకీయ చరిత్రలో సిపిఐ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని తెలిపారు. ఈ శతాబ్ది ముగింపు ఉత్సవాలను



ప్రజలు, శ్రేయోభిలాషులు సహకరించి విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, పల్లె శేఖర్ రెడ్డి, జిల్లా సమితి సభ్యులు దుబ్బాక భాస్కర్, మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, ఉడుత రామలింగం, పిల్లి శంకర్, టంగుటూరు రాములు, బద్దుల సుదాకర్, దాసరి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మనబోలు మండల కేంద్రంగా ప్రకటించాలని ఎంపీ.చామలకు వినతి

నార్కట్ పల్లి, జనవరి 11 ( ప్రజా జ్యోతి ): మండల కేంద్రానికి దాదాపుగా 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న అమ్మనబోలు గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి అసెంబ్లీలో మాట్లాడుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొంపల్లి సైదులు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కావటి పరుశురాం, ఉప సర్పంచ్ సునీత



మల్లేష్, వార్డు మెంబర్లు లవ కుమార్, సురుగు కుమార్, ఎలుక లింగయ్య శిరీష, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కావటి యాదయ్య, రాపోలు వెంకన్న, డాక్టర్ బిక్షం, బాసాని మల్లేష్, సామయుద్ధం రెడ్డి, డీజే గణేష్ పాల్గొన్నారు.

# ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ క్యాలెండర్ ఆవిష్కరణ

భూదాన్ పోచంపల్లి, జనవరి 11 (ప్రజాజ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని నేతన్న విగ్రహం వద్ద జిల్లా అధ్యక్షుడు భోగ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు బొమ్మగాని గణేష్, జిల్లా ఉపాధ్యక్షులు తునికి దశరథ,జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా హరి రెడ్డి , మండల అధ్యక్షుడు దోర్నాల గణేష్, ఉపాధ్యక్షులు సీత శ్రవణ్, కేమ విష్ణుమూర్తి, మాజీ అధ్యక్షుడు గుద్దేటి



పాండు, సహాయ కార్యదర్శి మాచర్ల కృష్ణానందం, కార్యవర్గ సభ్యులు గోదాసు శేఖర్, చెరుపెల్లి గణేష్, సభ్యులు చెక్క శ్రీనివాస్, దొడ్డమోని వంశీధర్, ఎర్రవ విగ్నేష్, పుట్ట బత్తిని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 60 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

సంస్థాన్ నారాయణపురం,

జనవరి 11, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన అంతటి స్వామి గౌడ్ కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు 60 వేలను గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి అందజేశారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన చెక్కును ఆదివారం అంతటి స్వామి గౌడ్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు మందుగుల బాలకృష్ణ, మాజీ సర్పంచ్ కొండేటి నరసింహ, నాయకులు భూపనీ బలరాం, ఉప్పల వెంకటేష్, మారగోని శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు కృషి చేయాలి

## యాదవ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణలో గుడిపాటి కోటయ్య

మిర్యాలగూడ, జనవరి 11,( ప్రజాజ్యోతి ): నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు గ్రామ అభివృద్ధి కోసం కృషి చేయాలని యాదవ సంఘం డివిజన్ అధ్యక్షుడు గుడిపాటి కోటయ్య యాదవ్ అన్నారు. ఆదివారం యాదవ సంఘం భవనంలో అఖిల భారత యాదవ సంఘం జంగా లక్ష్మణ్ యాదవ్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికలు నియోజకవర్గ వ్యాప్తంగా గెలుపొందిన యాదవ సర్పంచులు, ఉప సర్పంచ్లు వార్డు సభ్యులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు కృషిచేసి ఆదర్శంగా నిలవాలన్నారు. రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో ఉన్న యాదవులందరినీ ఏకం చేస్తూ నూతన సంవత్సర క్యాలెండర్ను రూపొందించటం అభినందనీయం అన్నారు. సర్పంచులు జక్కుల రమణ, ఎల్లయ్య యాదవ్, కునుకుంట్ల అంజయ్య, గుండెబోయిన



వెంకన్న, రాయనబోయిన మల్లయ్య, చిలకల మురళి, ఉప సర్పంచ్లు చిలకల సతీష్, గుండెబోయిన మల్లయ్య, గోవింద చిట్టెమ్మ, చిర్ర మల్లేష్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షుడు కట్టబోయిన శ్రీనివాస్, తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ బట్టు రమాదేవి వెంకట్,సర్నాల వెంకన్న, పట్టణ ప్రధాన కార్యదర్శి పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, జడ రాములు, కంచుగట్ల లింగయ్య, కన్నెబోయిన వెంకటేశ్వర్లు, గుడిపాటి మట్టయ్య, కట్టెబోయిన లక్ష్మణ్ యాదవ్,అర్వ అశోక్, చిర్ర మల్లయ్య, కలికిన బోయిన కోటయ్య, గంగుల బిక్షం, అబ్బులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో జనగాం లో కబడ్డీ పోటీలు ప్రారంభం

**సంస్థాన్ నారాయణపురం,**

జనవరి 11, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలను ఆ పార్టీ మండల అధ్యక్షుడు నర్రి నరసింహ ప్రారంభించారు. గత మూడు సంవత్సరాలుగా గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ప్రతిభను కనబరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎదుటి తిరుమలేష్, సీనియర్ నాయకుడు బెల్లంకొండ



నరసింహ, క్రీడల వ్యవస్థాపక అధ్యక్షుడు బైకని సైదులు, మాజీ ఎంపీటీసీ గడ్డం పెంటయ్య, వార్డు సభ్యులు, సీనియర్ నాయకులు తండా శ్రీను, చుక్కా కళ్యాణ్, ఏర్పుల సాయికుమార్, గడ్డం అనిల్ ,గడ్డం జయంత్, గడ్డం ఈశ్వర్, క్రీడాకారులు, బిఆర్ఎస్ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## బ్రెయిన్ క్యాన్సర్ నాగరాజుకు ఆర్థిక సహాయం

### కష్టంలో ఉన్నవారికి అండగా యువత

### మానవత్వానికి మరో నిదర్శనం ఆపద్బాంధ ఫౌండేషన్

### యువతకు స్ఫూర్తి సందేశం

### టూ టౌన్ ఎస్సై సైదులు

**నల్గొండ జనవరి 11 (ప్రజా జ్యోతి)**

నిడమనూరు మండలానికి చెందిన నాగరాజు బ్రెయిన్ స్ట్రోక్తో బాధపడుతున్న సమయంలో, ఆపద్బాంధ ఫౌండేషన్ సభ్యులు మానవత్వంతో స్పందించి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడం అభినందనీయం. ఈ కార్యక్రమానికి విచ్చేసిన నల్గొండ టూ టౌన్ ఎస్సై సైదులు మాట్లాడుతూ.. యువత ఇలాంటి సేవా కార్యక్రమాల్లో ముందుండాలని, కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన సమాజ సేవ అని అన్నారు. ఇలాంటి ఫౌండేషన్ ఆదరించాలని సూచించారు. ఫౌండేషన్ సభ్యులను హృదయపూర్వకంగా అభినందించారు. శాసన పరిరక్షకుడిగా మాత్రమే కాకుండా, సమాజానికి దిశానిర్దేశం చేసే మార్గదర్శికంగా ఉండాలని యువతకు ప్రోత్సాహం అందరికీ స్ఫూర్తిదాయకం మానవత్వం, సేవాభావం, ఐక్యత ఇవే బలమైన సమాజానికి పునాదులు అని టూ టౌన్ ఎస్ఐ సైదులు అన్నారు. ఈ కార్యక్రమం యువత, పోలీసు సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.



## గ్రామాల అభివృద్ధికి పాటుపడాలి

**- ఎమ్మెల్యే జైవీర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు**



హాలియా,జనవరి11(ప్రజా జ్యోతి) ఇటీవల నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులు గ్రామాల అభివృద్ధికి పాడుపడాలని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. మండలంలోని ఇబ్రహీంపేట కొత్తపల్లి గ్రామ సర్పంచులు గా ఎన్నికైన అలుగుల బ్రహ్మానంద రెడ్డి ఎడవల్లి వంశి కృష్ణారెడ్డి ఆదివారం నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి రాజకీయాలకు అతీతంగా గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించాలని సూచించారు. అవసరమైన నిధులు ప్రభుత్వ సహకారంతో మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ కర్నాటి లింగారెడ్డి,మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, ఎడవల్లి నరేందర్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

## ఇంటి పెద్దని కోల్పోయిన కుటుంబానికి ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ బాసట

## 100 కిలోల బియ్యం అందజేత

**సంస్థాన్ నారాయణపురం,**

జనవరి 11, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన కట్టా కృష్ణమూర్తి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. పేద కుటుంబానికి చెందిన కృష్ణమూర్తి



మరణంతో ఆ కుటుంబానికి వంద కేజీల బియ్యాన్ని ఆదివారం ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ సభ్యులు అందజేశారు. పేద కుటుంబం గురించి తెలుసుకున్న ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ భాస్కర్ సంస్థ సభ్యుల ద్వారా బియ్యాన్ని పంపించారు. నిరుపేదలకు ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ అండగా ఉంటుందని సభ్యులు వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నీళ్ల అనిత శంకర్, పట్నం బాలకృష్ణ సంస్థ సభ్యులు, కాలనీ యువత తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ జోసెఫ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**పాతికేళ్ల తర్వాత బాల్య స్నేహితుల ముచ్చట్లు**

**సిల్వర్ జూబ్లీ వేడుకల్లో విరిసిన మధుర జ్ఞాపకాలు**

**ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్న పూర్వ విద్యార్థులు**

**నాటి గురువులకు ఘన సన్మానం**

**నాగార్జునసాగర్ జనవరి 11 ప్రజా జ్యోతి**

వెలకట్టలేని స్నేహానుబంధం నాడు పలకా బలపం పట్టిన



చేతులు నేడు సమాజంలో వివిధ హోదాల్లో ఉన్నత శిఖరాలలో ఉన్న కానీ,చదువుకున్న బడిని,నేర్పిన గురువును,తోటి స్నేహితులను మాత్రం మరువలేదు,నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని సెయింట్ జోసెఫ్ హై స్కూల్ 1999-2000 విద్యా సంవత్సరానికి చెందిన పదవ తరగతి విద్యార్థులు తమ సిల్వర్ జూబ్లీ 25 ఏళ్ల వేడుక ను ఆదివారం అత్యంత కోలాహలంగా జరుపుకున్నారు, ఈ ఆత్మీయ సమ్మేళనానికి వివిధ ప్రాంతాల నుంచి పూర్వ విద్యార్థులు తరలివచ్చారు, పాఠశాల గేటు లోపలికి అడుగు పెట్టగానే ఒకసారిగా అందరూ తమ చిన్ననాటి స్మృతుల్లోకి వెళ్ళిపోయారు,ఒకరినొకరు కౌగిలించుకుని,పేర్లు పెట్టి పిలుచుకుంటూ ఆత్మీయ పలకరింపులతో ఆ ప్రాంతమంతా



సందడిగా మారింది,నువ్వు అప్పుడు ఇలా ఉండేవాడివి ఇప్పుడు గుర్తుపట్టలేనంతగా మారిపోయావు అంటూ ఒకరినొకరు ఆటపట్టించుకుంటూ చిన్నపిల్లలైపోయారు, అనంతరం వేదికపై ఉన్న ఆనాటి పాఠశాల ప్రిన్సిపల్ విజయ ప్రభావతి,మిగతా గురువుల నుంచి ఆశీనులను అందుకొని శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలను,అందజేశారు,సుమారు పాతికేళ్ల తర్వాత కలిసిన ఈ ఆత్మీయ క్షణాలను ప్రతి ఒక్కరూ తమ ఫోన్లలో ఫోటోలుగా భద్రపరుచు కున్నారు.ఈ కార్యక్రమంలో 2000 సంవత్సరం 10వ తరగతి చదివిన విద్యార్థులు తమ కుటుంబాలతో సహా కలిసి పాల్గొని ఆటలు,పాటలతో ఈ కార్యక్రమాన్ని,విజయవంతం,చేశారు.పాల్గొనవారు,శ్రీను,రాజేష్,నాగు,ముబిన్.డి శ్రీనివాస్,నాగేందర్,టి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# లిఖిత హోమ్స్ ఆర్కేడ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహణ

**కోదాడ టౌన్,జనవరి 11 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణంలోని కట్టకొమ్ము గూడెం రోడ్డు లిఖిత హోమ్స్





ఆర్కేడ్ ఆధ్వర్యంలో ఆదివారం ముగ్గుల పోటీల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, బాలికలు పెద్ద ఎత్తున పాల్గొని తమ కళా ప్రతిభను ప్రదర్శించారు.రంగురంగుల ముగ్గులతో పరిసర ప్రాంతం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. సంప్రదాయ సంస్కృతి పరిరక్షణకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని నిర్వాహకులు తెలిపారు. మొదటి ప్రైస్ అమల, రెండవ ప్రైజ్ ఉష, మూడవ ప్రైస్ స్వాతి లకు బహుమతులను అందించారు.పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి నిర్వాహకులు బహుమతులు అందజేశారు. కార్యక్రమం విజయవంతంగా ముగియడంతో పాల్గొన్న మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కిరణ్, శ్రీదేవి కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.



# మద్యం వద్దు-మైదానం ముద్దు

**గంజాయి వద్దు - గ్రౌండ్ మనకు హద్దు**

**యువత క్రీడలో రాణించాలి.**

**హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షులు వంగాల హరీష్ చారి.**

దేవరకొండ, జనవరి 11(ప్రజా జ్యోతి ) క్రీడలలో రాణిస్తున్న పార్వతి పుత్ర హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ సేవ కార్యక్రమాలు మాత్రమే కాకుండా క్రీడలలో కూడా పాల్గొని గెలుపుకోసం



ప్రయత్నం చేసి ఆ గెలిసిన డబ్బులను నిరుపేదలను ఆదుకోవడమే లక్ష్యంగా ముందుకు పోతున్న హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు. ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షులు వంగాల హరీష్ చారి మాట్లాడుతూ యువత క్రీడా రంగాలలో ముందు ఉండాలి ,అలాగే ప్రతి మనిషిలో సేవ ద ం అలవాటు చేసుకోవాలి అని తెలిపారు . అలాగే యువత చెడు దారులకు అలవాటు పడకుండా ఉండాలి మద్యం వద్దు-మైదానం ముద్దు గంజాయి వద్దు - గ్రౌండ్ మనకు హద్దు అనే నినాదం తో యువత ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు.

# రంగశాయిరెడ్డి జీవితం ఆదర్శనీయంఃఎమ్మెల్యే జయవీర్

నిడమనూరు,జనవరి11(ప్రజాజ్యోతి) :కాంగ్రెస్ సీనియర్ నాయకులు యడవెల్లి రంగసాయిరెడ్డి జీవితం ఆదర్శనీయమని ఈ ప్రాంత అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి అన్నారు. ఆదివారం తుమ్మడంలో రంగశాయిరెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మాజీ డిప్యూటీ స్పీకర్ నేతి విద్యాసాగర్, బుసిరెడ్డి పాండురంగారెడ్డి, పలువురు ప్రముఖులు పాల్గొని రంగశాయిరెడ్డి చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. కార్యక్రమంలోమాజీ ఆప్కాబ్ చైర్మన్ యడవల్లి విజేందర్ రెడ్డి, నిడమానూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతిసత్యం,మేరెడ్డి వెంకట్ రాహుల్, యడవల్లి నరేందర్ రెడ్డి,ఎడవల్లి వల్లభ్ రెడ్డి ,కర్నాటి లింగారెడ్డి, కొండేటి మల్లయ్య, విరిగినేని అంజయ్య, మర్ల చంద్రారెడ్డి, బుచ్చిరెడ్డి,




నందికొండ రామేశ్వరి మట్టారెడ్డి, కొండా శ్రీనివాస్ రెడ్డి, దుబ్బాకుల రాంరెడ్డి, ఉన్నం సత్యనారాయణ, పలువురు సర్పంచులుగుండెబోయిన పూజారాజు, చెరక సంధ్య శ్రీను,చిత్రం సంతోష్ సర్పంచ్,శేషరాజు సంధ్య శ్రీను,లింగంపల్లి రవి,రూపని పుష్పలత కృష్ణయ్య,బుర్రి స్వాతి పరమేష్,ధర్మారపు వెంకన్న ,సలికంటి పద్మ సత్యం,పోకల కృష్ణయ్య ,బుర్రి వెంకన్న,బొమ్మన బోయిన సత్యనారాయణ,అంకతి రజిత గిరి,పాక లింగయ్య , ఉపసర్పంచ్ దేవిరెడ్డి నాగిరెడ్డి,గోగుల సుజాత నాగయ్య,కాంగ్రెస్ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ..

**నూతనకల్.. జనవరి 11 ప్రజాజ్యోతి :**

సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు ఒక వరం లాంటిదని తుంగతుర్తి నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షులు పాల్వాయి నాగరాజు అన్నారు.ఆదివారం మండల పరిధిలోని వెంకేపల్లి



గ్రామానికి చెందిన కుంట జయమ్మ అనారోగ్యానికి గురికావడంతో సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరైన రూ.60000 చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు సైరెడ్డి సుధీర్ రెడ్డి, పాల్వాయి రవీందర్,చూడి విజయరెడ్డి,గంగాధరి నాగరాజు, సైరెడ్డి ఆదిరెడ్డి,యనగందుల యాదగిరి,తీపి రెడ్డి లింగారెడ్డి, దిలీప్ రెడ్డి,మాతంగి గోవర్ధన్,కట్ట అర్జున్ రెడ్డి,కట్టపోలోజు శ్రీను, దామెర్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## రెండేళ్లలో చేసిన మోసం చాలు..

# పాలనపై దృష్టి పెట్టు

## సీఎంకు కేటీఆర్ హితవు

**హైదరాబాద్**

బీఆర్ఎస్ ప్రభుత్వం గద్దె దిగే నాటికి రాష్ట్రంలో రూ.3.5లక్షల కోట్లు అప్పు ఉందని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వం చేసిన ఈ అప్పులతో ప్రజలకు సంక్షేమ పథకాలు అందించామని ఆయన సోదాహరణగా వివరించారు. ఈ అప్పుల విషయంలో తమపై సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో పార్టీ కేడర్‌ను ఉద్దేశించి కేటీఆర్ మాట్లాడారు.రాష్ట్ర ప్రజల ఆస్తులు హారతి కర్పూరంలా కరిగిపోతున్నాయంటే అందుకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమంటూ రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు కేటీఆర్. ఈ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు అమలు చేయడం లేదని ఈ సందర్భంగా కేటీఆర్ ఆరోపించారు. ఈ హామీలు ఎందుకు అమలు చేయడం లేదంటూ నిన్నమొన్నటి వరకు ప్రశ్నిస్తే.. సీఎం రేవంత్ రెడ్డి నవ్వేవారని.. ఇక్కడ లంకెబిందెలు ఉంటాయని తాను వచ్చానని.. కానీ అవి ఇక్కడ లేవని రేవంత్ చెప్పారని కేటీఆర్ మండిపడ్డారు.కానీ కొత్తగా సీఎం రేవంత్ రెడ్డి ఒకటి నేర్చుకున్నారని వ్యంగ్యంగా అన్నారు కేటీఆర్. రాష్ట్రాన్ని కేసీఆర్ అప్పులపాలు చేసి పోయాడంటూ విమర్శలు చేస్తున్నారన్నారు. అందుకే ఈ హామీలు నెరవేర్చలేకపోతున్నానని సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్నారని ఎద్దేవా చేశారు. అయితే కేసీఆర్ అప్పులు చేసిన మాట వాస్తవమేనని ఈ సందర్భంగా కేటీఆర్ అంగీకరించారు. అంతేకాదు.. తెలంగాణలో కేసీఆర్ చేసిన అప్పుపై కాంగ్రెస్ నేతలు పలువురు పలు విధాలుగా మాట్లాడుతున్నారని చెప్పుకొచ్చారు. దాంతో పార్లమెంట్‌లో బీజేపీ సభ్యుడు అడిగిన ప్రశ్నకు కేంద్రం స్పష్టమైన సమాధానం చెప్పిందని కేటీఆర్ గుర్తు చేశారు.

# సూర్యాపేట జిల్లా పెరిక సంఘం అధ్యక్షుడిగా సముద్రాల రాంబాబు

**రెండు రాష్ట్రాలకు వారధిగా పెరిక భవన్ నిర్మాణం చేయాలి**

**ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉంటే కుల అభివృద్ధి సాధ్యం కాదు**

**భేషజాలకు పోకుండా కుల అభివృద్ధికి సమిష్టిగా పాటుపడాలి**

**రాష్ట్రంలో పెరిక కుల కార్పొరేషన్ ఏర్పాటుకు నా వంతు కృషి చేశాను**

**సూర్యాపేటలో పెరిక భవన్ నిర్మాణానికి నా వంతు సహకారం ఉంటుంది**

**పెరికకుల సూర్యాపేట జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో కుల ముద్దుబిడ్డ, రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య**

**కోదాడ టౌన్, జనవరి 11 (ప్రజా జ్యోతి):**

సూర్యాపేట జిల్లా కేంద్రంలో పెద్దలు జుట్టుకొండ సత్యనారాయణ, అంగిరేకుల నాగార్జున సహకారంతో గత ప్రభుత్వంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలో పెరిక భవన్ ఏర్పాటుకు సాధించుకున్న ఎకరం స్థలంలో చేపట్టే పెరిక భవన్ నిర్మాణం రెండు రాష్ట్రాలకు వారధిగా జాతీయ రహదారి 65 పై ఉండబోతుందని పెరికకుల ముద్దుబిడ్డ, రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య అన్నారు. ఆదివారం రాత్రి కోదాడ పెరిక హాస్టల్ భవనంలో ఏర్పాటుచేసిన సూర్యాపేట జిల్లా కుల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సూర్యాపేట జిల్లా పెరిక సంఘం అధ్యక్షుడిగా సముద్రాల రాంబాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. తాను సీనియర్ కాంగ్రెస్ నాయకుడిగా ఉంటూ పార్టీ అధినాయకులతో మాట్లాడి మన కులానికి కార్పొరేషన్ ఇస్తామని మేనిఫెస్టోలో చేర్చిన తర్వాతనే తాను ప్రచారానికి వెళ్లినట్లు తెలిపారు. అధికారం చేపట్టిన తర్వాత తమ కులానికి అనుకున్న ప్రకారం పెరిక కార్పొరేషన్ ఇవ్వాలని కోరగా కార్పొరేషన్ ఏర్పాటు చేశారన్నారు. కాంగ్రెస్ అధినాయకులు మీకు వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ కావాలా పెరికల కార్పొరేషన్ చైర్మన్ కావాలా అని అడిగితే తాను పెరిక కార్పొరేషన్ చైర్మన్ పదవి కోరుకుంటే మన కులానికి చెందిన మరొకరికి పదవి వచ్చే అవకాశం ఉండదని ఆలోచించి మన కులానికి మరో కార్పొరేషన్ పదవి రావాలని ఆలోచనతో తాను వికలాంగుల కార్పొరేషన్ పదవి కోరుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం కొందరు కండువా కప్పుకుంట ఆ పదవి మాకు ఇవ్వమని కోరుతున్నారని పార్టీ కోసం పనిచేసే వారికే పదవి ఇవ్వాలన్నారు. కులంలో తనను తక్కువ చేశారని తనకు పదవి రాకుండా చేసేందుకు 100 బైక్ లతో రాలి నిర్వహించాలని చూశారని తనంటే ఎందుకంత విషమని ప్రశ్నించారు. కులం గురించి ఆలోచించడం తప్ప తనకు వేరే తెలియదని ఈ కులంలోనే పుట్టాను ఈ కులంలోనే పోతాను ఉన్నంతకాలం కుల అభివృద్ధికి పాటుపడతాను అన్నారు. ఈ జిల్లా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి శిష్యుడనని చెప్పేందుకు తాను గర్వపడతానని అన్నారు. హైదరాబాదులో ఖైరతాబాద్లో ఉన్న భవనం కట్టిన వారి కాళ్లు కడగాలని గాంధీభవన్ కు వెలుతుంటే ప్రతి ఒక్కరికి ఆ భవనం మన ఆత్మ గౌరవాన్ని చాటుతుందన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆత్మగౌరవ భవనాన్ని మన కాంగ్రెస్ ప్రభుత్వం లోని పూర్తి చేయాలని చేద్దామని అన్నారు. మనము పార్టీలకు పుట్టలేదు కానీ కులానికి అయితే పుట్టామని జిల్లా పెద్దలు జుట్టుకొండ సత్యనారాయణ, అంగిరేకుల నాగార్జున ఆశీర్వాదాలు మనకుంటే అన్ని సవ్యంగా జరుగుతాయని కోదాడ పెరిక హాస్టల్ కు దీటుగా భవన నిర్మాణం జరగాలన్నారు. పెరిక కార్పొరేషన్ నుంచి, మంత్రులు ప్రభుత్వంతో మాట్లాడి నిధులు ఇప్పించేందుకు కృషి చేస్తాను అన్నారు. కుల ఐక్యత పెరగాలని ఎన్నికల అప్పుడే పార్టీలను అధికారంలో ఎవరు ఉన్న వారి వెంటే ఉండాలని సూచించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నవారితో అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. సూర్యాపేట జిల్లా పెద్దలు వర్గాలకు తావు లేకుండా సమాలోచన చేశారని అన్నారు. జిల్లా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ లతో తనకు సన్నిహిత్యం ఉందని వారి సహకారంతో కులాభివృద్ధికి పాటుపడతానన్నారు. కులం కోసం పోరాడుతున్న తనను ఇప్పటికీ అవమానిస్తూ ఉన్నారని వారి అవమానాలు నాకు ఆశీర్వాదాలుగా భావిస్తానన్నారు. సూర్యాపేట జిల్లా సంఘం ఎన్నికల కమిటీ 12 మంది సభ్యులు సూర్యాపేట నియోజకవర్గనికి అధ్యక్ష పదవి ఇవ్వాలని నిర్ణయించారని సూర్యాపేట నియోజకవర్గం పెద్దలు జుట్టుకొండ సత్యనారాయణ, అంజరేకుల నాగార్జునలు, పట్టణ కమిటీ అభిప్రాయాలు పరిగణలోకి తీసుకొని సమాలోచనలు చేశారన్నారు. ఈ లోగాని మరో వర్గం వారు రేపు సమావేశాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించడం తో రెండు వర్గాలుగా విడిపోతే పరిస్థితి ఏమిటని జిల్లా వాసిగా క్యాబినెట్ హోదాలో ఉన్న నేను జిల్లా కార్యవర్గాన్ని ప్రకటిస్తున్నానని తెలిపారు. ఈ కమిటీ రాష్ట్ర స్థాయి సంఘానికి అనుకూలంగా పనిచేస్తుందని మనం బేషాజాలకు పోకుండా ఐక్యంగా ఉండే భవన నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని పిలుపునిచ్చారు.



### సూర్యాపేట జిల్లా పెరిక సంఘం అధ్యక్షులుగా సముద్రాల రాంబాబు

సూర్యాపేట జిల్లా పెరిక సంఘం అధ్యక్షులుగా పెన్పాడు మండలం మహమ్మదాపురం గ్రామానికి చెందిన సముద్రాల రాంబాబును పెద్దల అభిప్రాయాల మేరకు ఏకగ్రీవంగా ఎన్నిక చేస్తున్నట్లు పెద్దలు జుట్టుకొండ సత్యనారాయణ, అంగిరేకుల నాగార్జున ల సమక్షంలో వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య ప్రకటించారు. గౌరవ అధ్యక్షులుగా వనపర్తి లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శిగా ప్రతిపాక జనార్దన్, యూత్ కమిటీ అధ్యక్షులుగా బుడిగం కిరణ్ కుమార్ లను నియమించినట్లు తెలిపారు. అలాగే సూర్యాపేట పెరిక భవన్ నిర్మాణ కమిటీ గౌరవ సలహాదారులుగా ముత్తినేని వీరయ్య, జుట్టుకొండ సత్యనారాయణ, అంగిరేకుల నాగార్జున, దొంగరి వెంకటేశ్వర్లు, సుంకరి అజయ్ కుమార్, రామినేని శ్రీనివాసులను నియమించారు. వీరంతా ఇతర కమిటీలను ఏర్పాటు చేసుకొని పెరిక భవన నిర్మాణానికి పాటుపడాల్సిందిగా కోరారు.

